## క్లుప్తంగా

### కేంద్ర పథకాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న అధికారులు, బీజేపీ నాయకులు

కడెం: మండలకేంద్రంతోపాటు పెద్దూర్ గ్రామంలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై అధికారులు, బీజేపీ నాయకులు శనివారం ప్రచార రథంతో అవగాహన కల్పించారు. పీఎం సురక్షబీమా యోజన, ఆయుష్మాన్ భారత్, పీఎం ఉజ్వల యోజన, పీఎం ముద్ర యోజన, ఆహార భద్రత, తదితర పథకాలపై ఎల్ఈడీ స్కీన్ ద్వారా ప్రజలకు వివరించారు. హెల్త్ సూపర్‌వైజర్ గోపాల్, ఎంఎల్‌హెచ్‌పీ రేణుక, నిరీక్షణ, బీజేపీ నాయకులు అమర వేణి రవీందర్‌గౌడ్ మోహన్‌నాయక్, రవీంద ర్‌రెడ్డి, కృష, దేవరాజ్, ఏఎస్ఎం లక్ష్మి తదిత రులు ఉన్నారు.

### అర్హులందరికీ కేంద్ర పథకాలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

లోకేశ్వరం: అర్హులందరికీ కేంద్ర పథకాలు అందజేస్తామని ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. మండలంలోని కిష్టాపూర్ గ్రామం లో కేంద్రం చేపట్టిన వికసిత భారత్ కార్యక్ర మాన్ని శనివారం ఆయన వీక్షించారు. అనం తరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్రం ప్రవేశ పెట్టిన పథకాలను సద్వినియోగం చేసు కోవాలని కోరారు. సర్పంచ్ శైలజ, అబ్దుల్లా పూర్ ఎస్బీఐ మేనేజర్ తిరుపతయ్య, టీజీబీ మేనేజర్ కల్లూర్ ఆశోక్, బీజేపీ అసెంబ్లీ క న్వీనర్ సుమన్‌కుమార్, ఎంపీటీసీ సభ్యుడు జయసాగర్‌రావు, మాజీ సర్పంచ్ మెండే శ్రీధ ర్, నాయకులు నరహరి,సుధీర్‌రెడ్డి, మంద భాస్కర్, సాయన్న, గణేశ్ పాల్గొన్నారు.

### వరి నారుమడుల పరిశీలన



పరిశీలిస్తున్న ఏఈవో అంబాజీ

సోన్: మండల కేంద్రంలో వరి నారుమడు లను ఏఈవో అంబాజీ శనివారం పరిశీలిం చారు. చలికాలంలో రైతులు తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తలను వివరించారు. రైతు వెం కటనారాయణ తదితరులు ఉన్నారు.

### చలాన్లపై రాయితీ సద్వినియోగం చేసుకోవాలి

భైంసాటౌన్: వాహనాలపై పెండింగ్ చలాన్లు ఉన్నవారు ప్రభుత్వం అందిస్తున్న రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పట్టణ సీఐ ఎల్.శ్రీను కోరారు. శనివారం ఉదయం పట్టణంలోని నయాబాదీ కాలనీలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సరైన ధ్రువపత్రాలు లేని 62 బైక్‌లు, ఆరు ఆటోలు, మూడు కార్లు, ఒక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుకున్నారు. అనంతరం కాలనీవాసులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. అపరిచితుల వద్ద నుంచి తక్కువ ధరకు వస్తున్నాయని వాహనాలను కొనుగోలు చేసి ఇబ్బందులకు గురికావొద్దని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రజలు పోలీసులకు సహక రించాలని కోరారు.

### సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

కడెం: మండలంలోని కన్నాపూర్ గ్రామానికి చెందిన పెద్ద భీమయ్యకు సీఎంఆర్ఎఫ్ నుం చి ఆర్థికసాయం మంజూరైంది. దీనికి సంబం ధించిన రూ.1.50 లక్షల విలువ గల చెక్కును ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు శనివారం బాధితుడికి అందించారు.

### రక్తహీనతపై అవగాహన

సారంగాపూర్: మండలంలోని ఇప్పచెలిమ గ్రామంలో గర్భిణులు, బాలింతలకు రక్తహీన తపై వైద్యాధికారి డాక్టర్ వేదవ్యాస్ శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులు, బాలింత లు ప్రతీరోజు ఆకుకూరలు, గుడ్లు, ఐరన్ ఉం డే ఆహారపదార్థాలు తీసుకోవాలని సూచిం చారు. ఐసీడీఎస్ స్త్రీశక్తి, రెవెన్యూ, అధికారు లు, ఎంపీడీవో సరోజ తదితరులు ఉన్నారు.

# ప్రజాపాలనకు దరఖాస్తుల వెల్లువ

- గ్రామాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు
- తరలివచ్చిన జనం
- దరఖాస్తులు స్వీకరించిన అధికారులు



కుంటాల: దౌనెల్లిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్, తదితరులు

కుంటాల: గ్యారంటీల పథకాల కోసం రాష్ట్ర ప్రభు త్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాలకు దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. మూడోరోజూ శనివారం ప్రజలు దరఖాస్తులు అందించేందుకు జనం తరలివచ్చారు. అధికారులకు అందించి రసీదు తీసుకున్నారు. మండలంలోని దౌనెల్లి గ్రామంలో ప్రజాపాలనలో ఎమ్మెల్యే రామారావు పటేల్ దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దరఖాస్తుల స్వీకరణలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎంపీపీ ఆప్క గజ్జారాం యాదవ్, సర్పంచ్ ఎండీ హైమద్, ప్రత్యేక అధికారి మసార్ రావు, తహ సీల్దార్ ఎజాజ్ అహ్మదాబాద్ ఖాన్, ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

లోకేశ్వరం: వట్టోలి, జోహర్‌పూర్, పిప్రి, హవర్గ గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. హవర్గలో ఎమ్మెల్యే రామారావు పటేల్ పాల్గొని మాట్లాడారు. దరఖాస్తుదారులకు ఇబ్బందులు లేకుండా చూడాల న్నారు. తహసీల్దార్ మోతీరాం, ఇన్‌చార్జి ఎంపీపీ మామిడి నారాయణ్‌రెడ్డి, మండల సర్పంచుల సం ఘం అధ్యక్షుడు భుజంగ్‌రావు, నాయకులు నర హరి, నారాయణ్‌రెడ్డి ఉన్నారు.

సారంగాపూర్: ధని, రాంసింగ్‌తండా, యాకర్‌పెల్లి, కంకెట గ్రామాల్లో మొత్తం 446 దరఖాస్తులు స్వీక రించారు. జెడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి గంగాధరయ్య, ఎంపీడీవో సరోజ, తహసీల్దార్ శ్రీదేవి, ఎంఈవో మధుసూదన్ ఉన్నారు.

లక్ష్మణచాంద: పీచర, చామన్‌పెల్లి, ధర్మారం, పార్ పెల్లి గ్రామాల్లో ప్రజలు దరఖాస్తులు అందజేశారు. ఇప్పటివరకు మొత్తం 3487 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు. మం డల ప్రత్యేకాధికారి శ్యామ్‌రావు, తహసీల్దార్ శ్రీల త,ఎంపీడీవో చంద్రశేఖర్,జెడ్పీటీసీ రాజేశ్వర్,ఎంపీ వో నసీరుద్దిన్ పాల్గొన్నారు.

తానూరు: ఉమ్రి(కే), బోల్సా గ్రామంలో ప్రజాపా లన నిర్వహించారు.ఎంపీడీవో శ్రీనివాస్‌రావ్, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

భైంసాటౌన్: పట్టణంలోని ఆయా వార్డుల్లో మూడో రోజు ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరణ కొనసా గింది. 4,6 వార్డులకు సంబంధించి ఏపీనగర్‌లోని మున్సిపల్ పార్క్‌లో దరఖాస్తులు స్వీకరించగా,



భైంసారూరల్: దేగాం గ్రామంలో..

ఏడో వార్డుకు సంబంధించి రాహుల్‌నగర్‌లోని బుద్ధవిహార్‌లో దరఖాస్తులు స్వీకరించారు. తొమ్మి దో వార్డు ప్రజలు పులేనగర్ శ్రీ సరస్వతి శిశుమం దిర్‌లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన వేదిక వద్ద దర ఖాస్తులు సమర్పించారు.

కడెం: ఎలగడప, దిల్దార్‌నగర్, నవబ్‌పేట్, పాండ్వ పూర్‌లో డీఆర్డీవో విజయలక్ష్మి పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసీల్దర్ రాజేశ్వరి, ఎంపీవో ఉపేందర్, ఏవో సంధ్యారాణి, ఏపీవో జయదేవ్, ఏపీఎం రాజారం ఉన్నారు.

భైంసారూరల్: సుంక్లి, మాటేగాం, దేగాం, వాలే గాం గ్రామాల్లో గ్రామసభలను తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్ పరిశీలించారు. ఎంపీవో మోజమ్ హుస్సేన్, ఎస్సై శ్రీకాంత్ ఉన్నారు.

ముధోల్: వెంకటాపూర్, బోర్గాం, చించాల, కారే గాం గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వ హించారు. ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటుచేసి ప్రజల నుంచి తహసీల్దార్ అతిపోద్దిన్ దరఖాస్తులు స్వీక రించారు. ఎంపీడీవో సురేశ్‌బాబు, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దిలావర్‌పూర్: మండల కేంద్రంతోపాటు గుండంప ల్లి, సముందర్ పల్లి, మాడేగాం గ్రామాల్లో ప్రజలు దరఖాస్తులు అందజేశారు. ఎంపీడీవో మోహన్, తహసీల్దార్ సరిత, ఎంపీవో అజీజ్‌ఖాన్‌లు పాల్గొన గా డీసీవో శ్రీనివాస్‌రెడ్డి కార్యక్రమాన్ని పర్యవేక్షిం చారు.

కుభీర్: మండల కేంద్రంతోపాటు గోడాపూర్, చొం



నిర్మల్‌టౌన్: దరఖాస్తులు స్వీకరిస్తున్న సిబ్బంది

డి, హంపోలి, సిర్పెల్లి గ్రామాల్లో దరఖాస్తులు అంద జేశారు. తహసీల్దార్ ఎం.సోము,ఎంపీడీవో లిం బాద్రి, సర్పంచులు ఉన్నారు.

నిర్మల్‌టౌన్: పట్టణంలోని 11,12,13,14,15 వ వార్డుల్లో ప్రజలు దరఖాస్తులు అందజేశారు. మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

ఖానాపూర్: పట్టణంలోని 5,6 వార్డులతోపాటు ఎర్వచింతల్, దిలావర్‌పూర్, గోడలపంపు, కొలాం గూడ గ్రామాల్లో దరఖాస్తులు స్వీకరించారు. కార్య క్రమాన్ని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, తహ సీల్దార్ పరిమళ్‌భౌమిక్, ఎంపీడీవో బాలే మల్లేశ్ పర్యవేక్షించారు.

సోన్: ప్రజాపాలనలో భాగంగా శనివారం మూడో రోజు మండలంలోని సిద్దులకుంటలో 302, న్యూబొప్పారంలో 359, జాఫ్రపూర్‌లో 290, కూచన్‌పెల్లిలో 203 మంది నుంచి దరఖాస్తులు స్వీకరించినట్లు జెడ్పీ డిప్యూటీ సీఈఓ శంకర్ తెలిపారు. తహసీల్దార్ శివరాజ్, ఎంపీడీవో మోహన్‌రెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్, ఐకేపీ ఏపీవో గంగామణి, సర్పంచులు, కార్యదర్శులు ఉన్నారు.

నర్సాపూర్(జి): తురాటి, కుస్లీ, బామిని(బి), చాక్ పల్లి గ్రామాల్లో ప్రజలు దరఖాస్తులు అందజేశారు. మండల ప్రత్యేక అధికారి అంజిప్రసాద్, తహ సీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో వనజ, ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్, సర్పంచులు అశ్విని, స్వరూప, పుష్పల, నస్రీన్ బేగం, కార్యదర్శులు పాల్గొన్నారు.



సారంగాపూర్: ధనిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న జెడ్పీటీసీ



భైంసాటౌన్: దరఖాస్తులు స్వీకరిస్తున కౌన్సిలర్



కడెం: ఎలగడపలో ..





### ఆధార్ కోసం బారులు

రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల కోసం ప్రజాపా లన పేరిట దరఖాస్తులు స్వీకరిస్తోంది. పథకాల అమ లుకు ఆధార్, రేషన్ కార్డు తప్పనిసరని అధికారులు చెబుతున్నారు. దీంతో జనం ఆధార్ కేంద్రాలకు క్యూ కడుతున్నారు. కొత్త రేషన్ కార్డు దరఖాస్తుతోపాటు పిల్లల ఆధార్ నమోదు కోసం గంటల తరబడి క్యూ కడుతున్నారు. చంటి పిల్లల తల్లులు, వృద్ధులు క్యూలో నిలబడలేక పక్కన కూర్చుంటున్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్

# రాములోరి అక్షింతల శోభాయాత్ర



కుంటాల: అక్షింతలను పల్లకిలో ఊరేగిస్తున్న భక్తులు

కుంటాల: మండలంలోని లింబా(బి) గ్రామానికి అయోధ్య రామాలయ అక్షింతలు శనివారం చేరుకు న్నాయి. మహిళలు మంగళహారతులతో పల్లకీలో రాములోరి అక్షింతలను గ్రామంలో శోభాయాత్రగా తీసుకెళ్లి హనుమాన్ ఆలయంలో భద్రపర్చారు. సర్పంచ్ పెద్దికాపు మల్లేశ్, గ్రామపెద్దలు గంగాధర్, కోట్టె అశోక్ కుమార్, తీగల సంజీవ్, సాయికిరణ్, నరాల సునీల్, జక్కుల శేఖర్ పాల్గొన్నారు.

లోకేశ్వరం: కిష్టాపూర్‌లో అయోధ్య అక్షింతలను శ్రీలక్ష్మీనరసింహస్వామి నుంచి ప్రధానవీధుల గుం డా భక్తులు ఊరేగింపు చేపట్టారు. అనంతరం ఆల యంలో పూజలు నిర్వహించారు.

భైంసారూరల్: అయోధ్య రామమందిర అక్షింత లను మహాగాం గ్రామస్తులు శనివారం ప్రధాన వీధుల గుండా శోభాయాత్రను నిర్వహించారు. త్రియంభకేశ్వర ఆలయం నుంచి హనుమాన్ మం దిరం వరకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి పూజలు చేశారు.

సోన్: అయోధ్య రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్



భైంసారూరల్: అక్షింతలను శోభాయాత్రగా తీసుకెళ్తున్న గ్రామస్తులు



సోన్: శ్రీరాముని చరిత్రను వివరిస్తున్న వినోద్‌కుమార్

ఆధ్వర్యంలో న్యూవెల్మల్ గ్రామంలో అయోధ్య అక్షింతలను సర్పంచ్ అంకం గంగామణి, వీడీసీ సభ్యుల అధ్వర్యంలో ఊరేగించారు. అంతకుముం దు లక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం అక్షింతలను హన్మాన్ ఆలయంలో భద్రపర్చారు. భారతీయ విద్యార్థి పరిషత్ జిల్లా ప్రముఖ్‌నారి వినోద్ శ్రీరాముని చరిత్రను భక్తులకు వివరించారు. ఆర్ఎస్ఎస్ ప్రముఖ్ హన్మాండ్లు, చిన్నయ్య, రెమ్మాయి సాగర్, దత్తాద్రి, జ్ఞానేశ్వర్, సాగర్, శ్రీనివాస్, అగ్గు దిలీప్, నర్సయ్య పాల్గొన్నారు.

# అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే రామారావు పటేల్

కుంటాల: ప్రజలకు అందుబాటులో ఉండి అందరి సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు గా కృషిచేస్తానని ఎమ్మెల్యే రామారావు పటేల్ పేర్కొన్నారు. ఎంపీపీ ఆప్క గజ్జారాం యాదవ్ అధ్యక్షతన కుంటాల సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. వచ్చే వేసవికాలంలో గ్రామా ల్లో తాగునీటి ఎద్దడి నివారణకు ముందు చర్యలు చేపట్టాలన్నారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రాణహిత–చేవెళ్ల చేపట్టిన పను లు త్వరగా పూర్తి చేయిస్తానన్నారు. గ్రామాల్లో విద్య, వైద్యం, తదితర మౌలిక వసతులు కల్పించేం దుకు కృషి చేస్తానని హామీఇచ్చారు. ఎంపీపీ మాట్లాడుతూ వెంకూర్ చెరువు అలుగు నిర్మిస్తే సాగునీరు అందడంతోపాటు భూగర్భ జలాలు వృ ద్ధి చెందుతాయన్నారు. ఓలా నుంచి అం బుగామాకు రోడ్డు వేయాలని కోరారు. కుంటాల పీహెచ్‌సీలో వైద్యురాలు లేక రోగులకు వైద్యం అం దడం లేదని, కంటి వెలుగు కార్యక్రమానికి సంబం ధించిన డబ్బులు ఇప్పటివరకు ఇవ్వలేదని సర్పం చులు దౌనికెని సమత, హైమద్ పేర్కొన్నారు. గ్రామసభల ద్వారా ఉపాధి బడ్జెట్ రూపొందించి నట్లు ఏపీవో గట్టుపల్లి నవీన్ తెలుపగా, పంట పొలాలకు వెళ్లే రోడ్లు నిర్మించాలని ఎమ్మెల్యే సూచించారు. కొత్త పంచాయతీల్లో త్వరలో రేషన్ షాపులు ఏర్పాటు చేసి ప్రజా పంపిణీ వ్యవస్థను



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

పకడ్బందీగా నిర్వహిస్తామని తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్ ఖాన్ అన్నారు. నీటిపారుదల శాఖ డిప్యూటీ ఈఈ రంజిత్‌కుమార్ మాట్లాడుతూ వర్షా కాలంలో దెబ్బతిన్న చెరువుల పనులకు మరమ్మతు చేపట్టినట్లు తెలిపారు. మహాలక్ష్మి పథకంలో మహి ళలకు ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం కల్పించి నా.. సరిపడా బస్సులు నడిపించాలని మహిళా సర్పంచులు ఆర్టీసీ అధికారి ఎంఏ హక్ దృష్టికి తీసు కెళ్లారు. సమావేశంలో ఎంఈవో ముత్యం, కోఆప్షన్ మెంబర్ గౌస్, సర్పంచ్ ఆనందరావు పటేల్, భైం సా ఏడీఏ వీణ, ఉద్యానవనశాఖ అధికారి జావిద్ పాషా, విద్యుత్‌శాఖ ఏఈ శివప్రసాద్, కుంటాల సర్పంచ్ సమత, పశువైద్యాధికారి ప్రకాశ్, ఎంపీవో రహీం, పీఆర్ఏఈ రఘువంశీ, ఐసీడీఎస్ సూపర్‌వై జర్ లక్ష్మి విశారద, డీఆర్‌వో రేష్మ, మత్స్యశాఖ ఎఫ్ఏ గయసొద్దీన్, వైస్ ఎంపీపీ మౌనిక, ప్యాక్స్ చైర్మన్ సట్ల గజ్జారాం, ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, ఎం పీవో రహీం, కోఆప్షన్ మెంబర్ గౌస్, ఎఫ్‌సీఐ మెం బర్ దీక్షిత్ పటేల్ పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప మహాపడి పూజ



లక్ష్మణచాంద: పూజలు చేస్తున్న స్వాములు

లక్ష్మణచాంద: మండలంలోని వడ్యాల్–కనకాపూర్ గ్రామాల మధ్యన గల ఫంక్షన్ హాల్‌లో శనివారం మహాపడి పూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వ హించారు. గురుస్వాములు పురుషోత్తమ చార్యు లు, శనిగారపు చిన్నయ్య ఆధ్వర్యంలో పూజలు చేప ట్టారు. అయ్యప్పకు పంచామృతభిషేకం, పుష్పా ర్చన, మెట్లపూజ తదితర పూజలు చేవారు. గురు స్వాములు లక్ష్మణ్, వేణుగౌడ్ అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

కుంటాల: మండలంలోని లింబా(కె)లో కార్యదర్శి జాదవ్ ప్రదీప్ నివాసంలో శనివారం అయ్యప్ప మహా పడిపూజ నిర్వహించారు. గణపతి, సుబ్రహ్మ ణ్యం, కుమారస్వామి చిత్రపటాలను అందంగా అలంకరించారు. హరిహరసుతునికి పంచామృతం



పూజలో పాల్గొన్న భక్తులు

తో అభిషేకం చేశారు. గురుస్వాములు జక్కని గజేం దర్, మహేశ్, దేవిదాస్, కదార్ల హరిప్రసాద్, శ్రీకర్ రెడ్డి పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీయాలి

- ఒలింపిక్ కమిటీ జిల్లా చైర్మన్ అయ్యన్నగారి భూమయ్య

నిర్మల్‌ఖిల్లా: విద్యార్థుల్లో అంతర్గతంగా దాగిఉన్న ప్రతిభను వెలికి తీయాలని జిల్లా ఒలింపిక్ కమిటీ చైర్మన్ అయ్యన్నగారి భూమయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని స్థానిక విజయ హైస్కూల్‌లో శాస్త్రీయ నృత్యంలో ప్రపంచ రికార్డు సాధించిన విద్యార్థు లను, జాతీయ క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థు లను శనివారం సన్మానించారు. భూమయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యతోపాటు అభి రుచి ఉన్న రంగాల్లో రాణించేలా ఉపాధ్యాయులు, పాఠశాలల యాజమాన్యాలు ప్రోత్సహించాలని సూచించారు. తెలంగాణ అథ్లెటిక్ అసోసియేషన్ వారు ఇటీవల నిర్మల్‌లో నిర్వహించిన అంతర్ జిల్లా స్పోర్ట్స్ మీట్–2023లో రన్నింగ్ అండర్–16 విభాగంలో జిల్లాకేంద్రంలోని విజయహైస్కూల్‌కు చెందిన పదవ తరగతి చదువుతున్న వై.సాత్విక, ఎన్.సంజన ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. సాత్విక గుజరాత్‌లో జరగనున్న జాతీయ పోటీలకు ఎంపికైంది. లాంగ్ జంప్ విభాగంలో బి.షారోన్ (పదో తరగతి) మూడో స్థానంలో నిలిచింది. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(తెలం గాణ)నిర్వహించిన రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్( అం



విద్యార్థులను సన్మానిస్తున్న భూమయ్య,ఉపాధ్యాయులు

డర్ –17) పోటీల్లో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా నుం చి విజయ హైస్కూల్ విద్యార్థులు టి.రామ్ చరణ్( 10వ తరగతి), శ్రీనిత్(9వ తరగతి) రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించారు. జాతీయ పోటీలకు ఎంపి కయ్యారు. భారత్ ఆర్ట్స్, హైదరాబాద్ వారు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం కోసం గచ్చిబౌలిలో నిర్వహించిన సామూహిక కూచిపూడి ప్రదర్శనలో విజయ స్కూల్ పాఠశాలకు చెందిన విద్యార్థిని పి.కీ ర్తిశ్రీ పాల్గొని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ధ్రువీక రణపత్రం అందుకున్నారు. వీరిని విజయ స్కూల్ యాజమాన్యం సన్మానించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మంచిరాల నాగభూషణం , ప్రిన్సిపాల్ సామ మోహన్‌రెడ్డి, వ్యాయామ ఉపా ధ్యాయులు గిరిప్రసాద్, కృష్ణవేణి, ఉపాధ్యాయు లు, విద్యార్థులు పాల్గొన్నారు.

### పాఠశాలలో న్యూఇయన్ వేడుకలు




కుంటాల: స్థానిక శాంతినికేతన్ పాఠశాలలో శనివారం 2024 నూతన సంవత్సర ముందస్తు వేడుకలు నిర్వహించారు. 2024 న్యూ ఇయర్ ఆకృ తిలో విద్యార్థుల ప్రదర్శన ఆకట్టుకుంది. ప్రిన్సిపాల్ సంతోష్, డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

### సావిత్రీబాయి పూలే జయంతిని అధికారికంగా నిర్వహించాలి

నిర్మల్‌చైన్‌గేట్: దేశ మొట్టమొదటి మహిళా ఉపా ధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జయంతిని జన వరి 3న రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిం చాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం బడి చంద్రశేఖర్ కోరారు. ఈ మేరకు రాష్ట్ర బీసీ సం క్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి శనివారం ఫోన్ ద్వారా విజ్ఞప్తి చేశారు.

### అయ్యప్పస్వాములకు భిక్ష

ఖానాపూర్: పట్టణంలోని శివాజీనగర్ కాలనీకి చెం దిన దుర్గి నారాయణ, అజయ్ గౌడ్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్‌లో అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు. ఆలయకమిటీ అధ్యక్షుడు అడి దెల రాజన్న, మాజీ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

### సీఐటీయూలో పలువురి చేరిక

ఖానాపూర్: టీఎస్జీవో అనుబంధ అంగన్‌వాడీ టీచర్స్ యూనియన్‌కు చెందిన పలువురు టీచర్లు శనివారం సీఐటీయూ యూనియన్‌లో చేరారు. విజయ, మునీంద్ర, సరోజ, వెంకటమ్మ, లక్ష్మిలకు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ కందు వాలు కప్పారు.

# లోక్ అదాలత్‌లో 1,468 కేసుల పరిష్కారం

భైంసాటౌన్: పట్టణంలోని ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు లో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆ ధ్వర్యం లో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా జడ్జి డి.దేవేంద్రబాబు నేతృ త్వంలో 1,468 కేసులు పరిష్కరించారు. వీటిలో 12 బ్యాంకు సంబంధిత కేసులకు సంబంధించి రూ.4.90 లక్షలు రికవరీ చే యించారు. రెండు సివిల్ కేసులను పరిష్కరించారు.

ఖానాపూర్: పట్టణంలోని ఖానాపూర్ కోర్టులో జూనియర్ సివిల్ జడ్జి జితిన్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో పలు కేసు



కేసులు పరిష్కరిస్తున్న జడ్జి దేవేంద్రబాబు

లను పరిష్కరించారు. 58 సివిల్ కేసులు, 411 ఎస్టీ సీలు, 10 సీఎల్‌సీలు మొత్తం 479 కేసులు పరిష్కా రమైనట్లు సిబ్బంది తెలిపారు.

### భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

కడెం: భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని మండలంలోని కన్నాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వేణుగోపాల్, కరుణాకర్, తిరుమల్, చరణ్ డిమాండ్ చేశారు. శనివారం వారు మాట్లాడుతూ సర్పంచ్ నరేందర్‌రెడ్డి, కొము రయ్య, రియల్ ఎస్టేట్ వ్యాపారులు చెన్నూరి నారాయణ, చెన్నూరి రాజన్నలు గ్రామంలోని 266 సర్వేనంబర్ గల భూమిని కబ్జా చేశారన్నారు. ఈ స్థలంలో వ్యాపార సముదాయాలు నిర్మించేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపిం చారు. ఈ విషయమై అధికారులు విచారణ చేపట్టాలని కోరారు.

### న్యూఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

నిర్మల్‌టౌన్: న్యూఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని పట్టణ సీఐ పురుషోత్తం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం రాత్రి సమయంలో ఇతరు లకు ఇబ్బంది లేకుండా వేడుకలు జరుపుకోవాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
నిర్మల్
90106 10882
99122 20764
Office mail : nzbadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
నిర్మల్ మరియు ముథోల్ :
జి.గంగాధర్ - 7997958182
టోల్ ఫ్రీ నెం.: 1800 425 9899